నల్లగొండ సత్యనిష్ఠ



నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

30 శుక్రవారం అక్టోబర్ 2026 పేజీలు: 3

రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

దేవరకొండ, అక్టోబర్ 29 (సత్య నిష్ఠ):చందంపేట మండలం రేకులగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కద్దాల అంజయ్య ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డారు. దేవరకొండలోని సంజీవిని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ హుటాహుటిన హాస్పిటల్ కు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఆయన వెంట సర్పంచ్ ఎలుక జలంధర్ గౌడ్, సన్నాయిల ఉమామహేశ్వర్, కేతావత్ భధ్య నాయక్, చిలకల అంజయ్య, కేతావత్ రమేష్ నాయక్, బక్కతట్ల వెంకటయ్య, కేతావత్ లాల్ సింగ్ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ అభయహస్తం పథకం ఏమైంది..?

- మాదిగలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- మాదిగల ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుంది : జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ

కోదాద, అక్టోబర్ 29 (సత్యనిష్ఠ): చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా మాదిగలకు అంబేద్కర్ అభయహస్తం పథకం కింద 12 లక్షల రూపాయలు వెంటనే అందజేయాలని ఎంఆర్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడ పట్టణంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పథకం అమలుకు కార్యాచరణ రూపొందించాలని, లేని పక్షంలో మాదిగల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జ్‌లను నియమించారు-కోదాడ మండల ఇంచార్జ్ నార్కట్ల ప్రసాద్ మాదిగ, అనంతగిరి మండల ఇంచార్జ్ కొత్తపల్లి శ్రీనివాస్ మాదిగ, చిలుకూరు మండల ఇంచార్జ్ బొల్లె పోగు రాజేష్ మాదిగ, మునగాల మండల ఇంచార్జ్ లంజపల్లి శ్రీనివాస్ మాదిగ, నడిగూడెం మండల ఇంచార్జ్ కొత్తపల్లి నరహరి మాదిగ, మోతె మండల ఇంచార్జ్ కత్తుల రవి మాదిగ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ, జిల్లా కార్యదర్శి బొల్లె పోగు స్వామి మాదిగ, నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, బేడా బుడగ జంగాల అధ్యక్షులు సంకుల ముత్తయ్య లు పాల్గొన్నారు.

నెలలు నిండకముందే పుట్టిన శిశువులకు ప్రత్యేక వైద్య సంరక్షణ

మలక్‌పేట్ యశోదా ఆసుపత్రిలో అధునాతన నియోనేటాలజీ సేవలు

దేవరకొండ, అక్టోబర్ 29 (సత్యనిష్ఠ): దేవరకొండ పట్టణంలోని యాదవ సంఘం హాల్‌లో మలక్‌పేట్ యశోదా ఆసుపత్రి వైద్యులు బుధవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నెలలు నిండకముందే జన్మించిన, తక్కువ బరువుతో పుట్టిన, తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నవజాత శిశువులకు ప్రత్యేక వైద్య సంరక్షణ అందించడం ఎంతో అవసరమని తెలిపారు. నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం మలక్‌పేట్ యశోదా ఆసుపత్రిలో లెవల్-3 నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ)తో కూడిన ప్రత్యేక నియోనేటాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయని, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ అండ్ నియోనేటాలజిస్ట్ డాక్టర్ బి. ప్రశాంత్ బాబు ఆధ్వర్యంలో శిశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

పుట్టిన తొలి రోజుల్లో అప్రమత్తత అవసరం

నెలలు నిండకముందే పుట్టిన శిశువులకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఇన్ఫెక్షన్లు, కామెర్లు, రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం, శరీర ఉష్ణోగ్రతలో మార్పులు వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయని వైద్యులు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో సకాలంలో వైద్య పరీక్షలు, నిరంతర పర్యవేక్షణ ద్వారా శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే అవకాశం ఉంటుందని వివరించారు. లెవల్-3 ఎన్ఐసీయూలో శిశువుల ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా శ్వాస సహాయం, ప్రత్యేక పోషకాహార నిర్వహణ, తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు చికిత్స, కామెర్లకు ఫోటోథెరపీ, అవసరాన్ని బట్టి ట్యూబ్ ద్వారా పాలు అందించడం, సిరల ద్వారా పోషకాలు ఇవ్వడం వంటి ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు అవగాహన, మార్గదర్శకత్వం శిశువుల ఆరోగ్య సంరక్షణలో తల్లిపాల ప్రాధాన్యత ఎంతో ఉందని, తల్లిపాలు పట్టించే విధానం, ఇంటి వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డిశ్చార్జ్ తర్వాత పాటించాల్సిన సూచనలపై తల్లిదండ్రులకు తగిన మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు తెలిపారు. నవజాత శిశువుల్లో ఏవైనా అసాధారణ లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని, ముఖ్యంగా నెలలు నిండకముందే జన్మించిన, తక్కువ బరువుతో పుట్టిన శిశువుల విషయంలో ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అవసరమని సూచించారు.

నల్గొండలో గుండెపోటుతో రైతు మృతి

నల్గొండ, అక్టోబర్ 29 (సత్యనిష్ఠ): నల్గొండ చైతన్యపురి కాలనీకి చెందిన రైతు, మాజీ జర్నలిస్టు చిలుక విద్యాసాగర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. సాగర్ [illegible] ఎర్రచందనం, శ్రీ గంధం, టేకు తోటలు పెంచుతున్న రైతుగా విద్యాసాగర్ రెడ్డి అందరికీ సుపరిచితులు. గుండె సంబంధిత వ్యాధితో ఆయన ఈరోజు హైదరాబాద్‌లో మృతి చెందారు. కుటుంబ సభ్యులు విదేశాలలో ఉండడంతో ఆయన అంత్యక్రియలు ఎల్లుండి జరగనున్నట్లు సమాచారం.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 29 (సత్యనిష్ఠ): తెలంగాణ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బీఎల్ఆర్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలు శుభకార్యాలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆయా కార్యక్రమాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు, అభిమానులు వారిని ఆప్యాయంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం ధరలు నియంత్రించాలి

మట్టి మనిషి పాండురంగారావు

మిర్యాలగూడ, అక్టోబర్ 29 (సత్యనిష్ఠ): రైతుల వద్ద క్వింటా రూ.2,300కు కొన్న వడ్లను రూ.10 వేలకు బియ్యంగా అమ్మడం అన్యాయమని మట్టి మనిషి పాండురంగారావు అన్నారు. వడ్ల ధరలు తగ్గించి బియ్యం ధరలు భారీగా పెంచడం తగదని, ప్రభుత్వం ధరలు నియంత్రించి ధాన్యం ఎగుమతులు ఆపాలని, రైతు, వినియోగదారులకు నష్టం లేకుండా విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు.

బంగారుగడ్డ 29వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ,సత్యనిష్ఠ, అక్టోబర్ 29: పట్టణంలోని బంగారు గడ్డ 29వ వార్డులో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధాబాలకృష్ణ , వైస్ చైర్మన్ గుడిపాటి శ్రీశిష నవీన్ , 29వ వార్డు కౌన్సిలర్ జావీద్ , ఇతర కౌన్సిలర్లు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచి, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, రహదారులు మరియు ఇతర సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.

బీసీ అధికారులకు ప్రాధాన్యత గల పోస్టింగుల్లో అవకాశం కల్పించాలి

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 29 (సత్య నిష్ఠ): అనుభవం, నిజాయితీ, నిబద్ధత, పరిపాలనా నైపుణ్యం కలిగిన బీసీ అధికారులకు ప్రభుత్వం అండగా నిలవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం బీసీ భవన్ లో ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత గల శాఖల్లో బీసీ అధికారులకు అవకాశాలు కల్పిస్తూ వారి ప్రతిభకు తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు. పైరవీలకు తావు లేకుండా బీసీ వర్గాలకు చెందిన అధికారులు తమ ప్రతిభతో, కష్టపడి పనిచేసే తత్వంతో పరిపాలనా వ్యవస్థలో ముందుకు వస్తున్నప్పటికీ, వారికి కీలక బాధ్యతలు అప్పగించే విషయంలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందన్నారు. ప్రాధాన్యత గల శాఖలన్నీ ఒకే సామాజిక వర్గానికి కేటాయిస్తారా అని ప్రశ్నించారు. అర్హతలు, అనుభవం, పనితీరు ఆధారంగా బీసీ అధికారులకు కీలక పోస్టుల్లో అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ యువజన సంఘం నాయకులు గూడూరు భాస్కర్, చందూగౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

మర్రిగూడ,-సత్య నిష్ఠ: టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 1, 2 తేదీలలో కట్టంగూర్‌లో నిర్వహించనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మర్రిగూడ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల చేత వాల్ పోస్టర్ మరియు ఆహ్వాన పత్రికలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య మాట్లాడుతూ... కట్టంగూర్‌లో జరిగే టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం మరియు హక్కుల సాధన కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు యస్. వెంకటయ్య, రజయుద్దీన్, పి. శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, దోరతి, సబితా రెడ్డి, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఎల్నీనో పేరుతో ప్రభుత్వం రైతులకు షరతులు విధించడం అన్యాయం

- **మాజీ మండల రైతు బంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ**

మర్రిగూడ-సత్యనిష్ఠ: ఎల్‌నినో పరిస్థితులను సాకుగా చూపి రైతులు స్వీయ ప్రకటన (సెల్ఫ్ డిక్లరేషన్) నిబంధన రైతాంగాన్ని అవమానించడమే నని మాజీ మండలరైతు బంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇలాంటి సాకులు నిబంధనలు బంద్ చేసి రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి రైతు భరోసా సాయాన్ని పెంచి ఎకరాకు 40,000 రూపాయల సాయాన్ని అందించాలని వారు అన్నారు ఎల్నీనో వాతావరణ పరిస్థితులను సాకుగా చూపిస్తూ ప్రభుత్వం రైతులకు రకరకాల షరతులు విధించి కట్టడి చేయాలని చూడడం అన్యాయం ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెట్టే రైతు ఏ పంటవేయాలో ఎలా వ్యవసాయం చేయాలో ప్రభుత్వం దగ్గర స్వీయ ప్రకటన (సెల్ఫ్ డిక్లరేషన్)రాసి ఇచ్చి అనుమతి తీసుకోవాలని అనడం అభ్యంతకరం రైతు తన సొంత పొలంలో సాగు చేసుకోవడానికి కూడా ప్రభుత్వ అంగీకార పత్రాలు ఇవ్వాలనడం వారి హక్కులను కాలరాయడమే కాకుండా వారిని తీవ్రంగా అవమానించడమే ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రభుత్వం రైతులకు ధైర్యం చెప్పి ఆదుకోవలసిన బాధ్యతను మరిచి షరతులతో రైతులను వ్యవసాయానికి దూరం చేయడం తగదని అన్నారు గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు కౌలు రైతుల కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను పని దినాలను కల్పించి వారిని ఆదుకోవాలని ఆయన అన్నారు రైతులు వేసుకునే పంటలకు వారికి కావలసిన కరెంటు ని విత్తనాలను సరఫరా చేసి ఆదుకోవడం పోయి వాళ్ళ చావేదో వాళ్లు చస్తారు అన్నట్టుగా చూడడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని వారు ఎద్దేవా చేశారు ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొనే విధంగా గత ప్రభుత్వ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారు ముందు చూపుతో రైతులకు ఎరువులు విత్తనాలు సకాలంలో అందించి రైతుబంధుని రైతు భీమా వంటి పథకాలతో రైతంగాని ఆదుకున్న కేసీఆర్ గారిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని ఎలాంటి విపత్తులు వచ్చినా ఎదుర్కొనే విధంగా ఎన్నో ప్రాజెక్టులకు రూపకల్పన చేసి అదే విధంగా జల మరియు థర్మల్ వివిధ రకాల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు అంకురార్పణ చేసి తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటు పోకుండా చూసిన కేసీఆర్ గారిని రైతాంగం గుర్తు చేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారన్నారు ఈ సమావేశంలో వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు రామిడి వెంకట రమణారెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి యాకుబ్, రాష్ట్ర గిరిజన నాయకుడు రామావత్ శ్రీను నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బూరుగు నాగరాజు, గ్రామ ప్రధాన కార్యదర్శి వట్టికోటి శేఖర్, వార్డు సభ్యుడు కొండాపురం నరేష్ తదితరులు ఉన్నారు

నూతన వధూవరులను దీవించిన ఐఎంఏ బృందం

కోదాడ ,అక్టోబర్ 29 (సత్యనిష్ఠ) కోదాడ పట్టణం లోని వేమూరి సుధాకర్ ఫంక్షన్ హాల్ లో ఏనుగుల అప్పారావు కళ్యాణి ఏకైక పుత్రిక వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులైన వీరబాబు, శ్రీ లీల శ్రావ్య లను దీవించిన కోదాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఉప్పుల శ్రీనివాస రెడ్డి, డాక్టర్ చంద్ర మోహన్, ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, రామారావు, మోహన్ రావు, అప్పారావు, వెంకటేశ్వర రావు, పలువురు ప్రజా ప్రతినిధులు, శ్రేయోభి లాషులు బంధుమిత్రులు తదితరులు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

తుఫాన్‌తో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: మేకల నాగరాజు, వంగవీటి

కోదాద, అక్టోబర్ 29 (సత్యనిష్ఠ): తుఫాన్ తో కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, మేకల నాగరాజు డిమాండ్ చేశారు.రైతులు అప్పులు చేసి సాగు చేసిన పంటలు దెబ్బతిని ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి పారదర్శకంగా నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. అర్హులకు పంట నష్ట పరిహారం, బీమా పరిహారం త్వరగా అందించాలని, డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద తక్షణ సాయం అందించాలని కలెక్టర్ ను కోరారు.

ఏఐకేఎస్ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

- **డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్**

మిర్యాలగూడ,సత్యనిష్ఠ,అక్టోబర్ 29: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ),భారత ప్రజాతంత్ర యోజన సంఘం (డివైఎఫ్ఐ) ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఓఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడవత్ రవి నాయక్ మాట్లాడుతూ.. పోరాటాల పురిటి గడ్డ వీర తెలంగాణ సాయుధ పోరాటాల వారసత్వం ఉన్న నల్లగొండ ప్రాంతంలో ఏఐకేఎస్ జాతీయ మహాసభలు నిర్వహించడం గర్వకారణం అన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతులను ఇబ్బంది పెడుతుంటే ఏఐకేఎస్ రైతు జాతీయ సంఘం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ 50 అంచల ఛాతి అని విర్రవీగే నరేంద్ర మోడీ మెడలు వంచేటట్లు నల్ల చట్టాలను వెనక్కి తీసుకునేటట్లు ఏఐకేఎస్ జాతీయ సంఘం రైతుల పక్షాన పోరాటం చేసిందన్నారు. కావున ఈ సంఘం మహాసభలు జయప్రదం కొరకు రైతులు వేలాది సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ నెల 15వ తారీఖు నాడు జరిగే భారీ బహిరంగ సభ రెడ్ షర్ట్ వాలంటరీ కవాతుకు వేలాది మంది యువకులు కవాతులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలినో ప్రభావం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారైతంగానికి నిత్యావసర సరుకులు 12 రకాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతు మహాసభ జయప్రదం కొరకు రైతాంగం, యువకులు, మేధావులు నల్గొండ జిల్లాలో 15వ తారీఖు నాడు నిర్వహించే బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు జగన్, వీరన్న, సంపత్, డివైఎఫ్ఐ నాయకులు ఆశీర్వాదం,రవి నాయక్, సమీర్, కార్తీక్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

తుపాన్‌తో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

- **సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్**

సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి: తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా వరి పంటలు నేలకొరిగి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గరిడేపల్లి మండలం గానుగుబండ గ్రామంలో తుపాన్ కారణంగా దెబ్బతిన్న వరి పంటలను గురువారం ఆయన రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వరి పంట కోతకు సిద్ధమవుతున్న సమయంలో తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలు, వీచిన ఈదురుగాలులతో మండలంలోని పలు గ్రామాల్లో వరి పంటలు నేలకొరిగాయని తెలిపారు. రైతులు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి ఎంతో కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో నష్టం వాటిల్లడం బాధాకరమన్నారు.

పంటలు నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వస్తాయో లేదోనని ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టంపై అధికారులతో సర్వే నిర్వహించాలి. నష్టపోయిన పంటల వివరాలను సేకరించి, అర్హులైన రైతులకు తగిన పరిహారం అందించాలని కోరారు. రైతులను ఆదుకొని, వారికి ప్రభుత్వం అండగా ఉందనే భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, రైతు సంఘం నాయకులు కట్టా నర్సింహారావు, పంగ గోవిందు, చిక్కుళ్ల సైదులు, పోకల ఆంజనేయులు, మెండే వెంకన్న, ఈద సైదులు, ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి: సీఐటీయూ**
- **నాయకుడు ఎస్కే యాకూబ్ డిమాండ్**

సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి: మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు ఎస్కే యాకూబ్ డిమాండ్ చేశారు.

గురువారం గరిడేపల్లి మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కార్మికులు లక్షలాది మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నప్పటికీ, ప్రభుత్వం వారికి కనీస వేతనాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నెలకు రూ.2,000 గౌరవ వేతనంతో పనిచేస్తూ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గరిడేపల్లి మోడల్ స్కూల్‌లో కనీసం వంటగది కూడా లేకపోవడంతో చెట్ల కింద వంట చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. గ్యాస్ బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం వల్ల గ్యాస్ అందుబాటులో లేక, వర్షాలు పడినప్పుడు కట్టెల పొయ్యిపై వంట చేయడం కూడా కష్టంగా మారుతోందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు, మధ్యాహ్న భోజనం వండే కార్మికుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కిరాణా దుకాణాల్లో అప్పులు చేసి కూరగాయలు, పప్పులు, గుడ్లు కొనుగోలు చేస్తున్న కార్మికులు, బిల్లులు వచ్చిన తర్వాత వడ్డీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులతో ఏజెన్సీలను నిర్వహిస్తున్నారని వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.18,000 చెల్లించాలని, ప్రతి నెలా గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, కార్మికులకు యూనిఫాంలు అందించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్న కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీ దేవమ్మ మణెమ్మ నాగమ్మ జానకమ్మ వరమ్మ కె అరవింద పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరికలు

దేవరకొండ, అక్టోబర్ 29 (సత్యనిష్ఠ): గురువారం దేవరకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో నేరేడుగొమ్ము మండలం కచరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బిచ్చు నాయక్ తండాకు చెందిన పలువురు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ నాయకులు మోహం చాటేస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్, తాగునీరు వంటి రంగాల్లో తెలంగాణ గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఆయన గుర్తు చేశారు. అమాయకపు రైతులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి, అక్టోబర్ 28 (సత్యనిష్ఠ): చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ శివ సాయి కాటన్ జిన్నింగ్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు.రైతులు దళారులపై ఆధారపడకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పత్తిని శుభ్రంగా, తేమ శాతం తగ్గించి తీసుకురావాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రంలో ప్రదర్శించిన మద్దతు ధరల పట్టిక ప్రకారం పత్తి రకాన్ని బట్టి క్వింటాలుకు రూ.8,567 నుంచి రూ.8,667 వరకు ధరలు ఉన్నాయని, తుది ధర పత్తి నాణ్యత, తేమ శాతం, వర్తించే నిబంధనల ఆధారంగా నిర్ణయించబడుతుందని తెలిపారు.

ఆయిల్ పామ్ రైతుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి: మేకల ప్రదీప్ రెడ్డి

నల్గొండ, అక్టోబర్ 27 (సత్యనిష్ట): ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయిల్ పామ్ రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేకల ప్రదీప్ రెడ్డి కోరారు. ఆయిల్ పామ్ సాగుకు అధిక పెట్టుబడి అవసరమవుతుందని, అయితే గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు సరైన మద్దతు ధర కల్పించడంతో పాటు, సబ్సిడీలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం కావాలని, ఆయిల్ పామ్ రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రైతు బహిరంగ సభను జయప్రదం చేయండి: కల్లూరి మల్లేశం

ఆలేరు, అక్టోబర్ 29 (సత్యనిష్ట): నవంబర్ 15న నల్గొండలో జరిగే అఖిలభారత రైతు సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. గురువారం ఆలేరులో రైతుల కల్లాలు, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సభ నవంబర్ 15-18 మహాసభలో భాగంగా జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్ పోరాటాలను నిర్ణయిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి ఇక్బాల్, మోరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, గనగాని మల్లేష్, మోరిగాడి

అశోక్, మోరిగాడి రాజు, మోరిగాడి స్వరూప, మోరిగాడి మహాలక్ష్మి పాల్గొన్నారు.